## పూర్వవిద్యార్థుల సమావేశం

తురుమెళ్ళ (అమృతలూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త: తురుమెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతజయంతి ఉత్సవాల నిర్వహణకు పూర్వవిద్యార్థుల సమావేశంఈనెల 2న జరుగుతుందని ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో కోరింది. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు. ఉత్సవాలు విజయవంతానికి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కమిటీ గౌరవాధ్యక్షులు వై.షణ్ముఖరావు, వి.డి.ఆర్ మనోహర్, కొసరాజు మురళీకృష్ణ, కొడాలి అప్పాజీ, కొసరాజు వెంకట అప్పారావు తదితరులు కోరారు. సహచర పూర్వ విద్యార్థులకు సమాచారం అందించి సమావేశానికి వచ్చేలా సహకరించాలని కోరారు.





## రూ.90 లక్షలతో అభివృద్ధి పనులు: చందు సాంబశివుడు

వేమూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త: మండల గ్రామాల్లో గత ఏడాదిలో రూ.90 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు జడ్పీటీసీ డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. శనివారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో 13 పనులకు తొలివిడతగా రూ.54.50 లక్షల నిధులతో పనులు చేపట్టటం జరుగుతుందన్నారు. చదలవాడలో ఆర్.డబ్ల్యు.ఎస్ ద్వారా వాటర్ ట్యాంకు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేశామన్నారు. చావలిలో నూతనంగా పైపులైను నిర్మాణానికి రూ.లక్ష కుచ్చెళ్ళపాడు హైస్కూలుమరమ్మత్తులకు రూ.లక్ష, ఆర్.ఆర్.ఎం నిధులు రూ.8లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

**తెనాలి, కొల్లిపర, వేమూరు, చుండూరు, అమృతలూరు, దుగ్గిరాల, కొల్లూరు**

# ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం...ఇచ్చిన మాటను నిలుపుకొందాం

తెనాలి, డిసెంబరు 1 ప్రభాతవార్త: పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ నిరోధక కార్యక్రమంలో పని చేస్తున్న స్వచ్ఛంధ సంస్థలతో కలిసి ఎన్జీవో కళ్యాణమండపంలో ప్రదర్శన ఏర్పాటుచేశారు. అవగాహన సదస్సుకు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, హెచ్ఐవి/ ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యతగా గుర్తుచేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ తాడిబోయిన మస్తానమ్మ తన ప్రసంగంలో, పెళ్లికి ముందు యువతీయువకులు స్వచ్ఛంధంగా రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య అధికారి డాక్టర్ జి.శోభారాణి స్వాగతం పలికిన సదస్సులో కమిషనరు ఎవీయస్ రామకృష్ణ, ప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంఒ డాక్టర్ ప్రసాదరావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ ప్రేమ్‌కుమార్, విసిటిసి కౌన్సెలర్ ఎండి రఫీ, గ్రామసిరిచేయూత నాగేశ్వరరావు, ఆర్టిడ్స్ సంస్థ కార్యదర్శి యర్రు సాంబశివరావు, పిఎస్ఐ ఏరియా కమ్యూనికేషన్ మేనేజరు సిహెచ్.బసవేశ్వరరావు, కౌన్సిలర్లు సూర్యదేవర శశికళ, రమావత్ ఫిరంగా, జవ్వాజి వెంకట సుబ్రహ్మణ్యం, ఆరోగ్యసూపర్‌వైజరు అందె బాలచంద్రమౌళి, క్రాప సూరిబాబు, ముంగర వెంకటేశ్వర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు రవీంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు. మధ్యాహ్నం మునిసిపాలిటీ ఆధ్వర్యంలోనే ఎయిడ్స్ నిరోధక ర్యాలీని నిర్వహించారు. విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలోయాక్షన్‌ఎయిడ్స్ సంస్థకు రూ.4000 అందజేశారు. కాలేజి కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ప్రిన్సిపాల్ ఎ.రాజేశ్వరి, ఆర్టీసీ డిఎం ఇబ్రహీంపాల్గొన్నారు.




అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మనోహర్



ఎయిడ్స్‌పై ప్రదర్శనను తిలకిస్తున్న చైర్‌పర్సన్ డాక్టర్ మస్తానమ్మ



హెచ్ఐవి బాలలకు దుస్తులు పంపిణీ చేస్తున్న గణేష్‌యూత్



యాక్షన్‌ఎయిడ్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

**హెచ్ఐవి బాలలకు దుస్తులు పంపిణీ**

**తెనాలిరూరల్:** మండల గ్రామం కఠెవరంలోని ఆర్టిడ్స్ స్వచ్ఛంధసంస్థ కార్యాలయంలో వార్త, గ్లోబల్‌హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ ఎయిడ్స్ రోగులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆర్టిడ్స్ సహకారంలోని 90 మంది హెచ్ఐవి పీడిత బాలబాలికలకు అంగలకుదురులోని గణేష్ యూత్ వారు నూతన దుస్తులను అందజేశారు. సభకు ఆర్టిడ్స్ కార్యదర్శి యర్రు సాంబశివరావు అధ్యక్షత వహించారు. హెచ్‌సివి ఎండి కరణం వెంకటేశ్వరరావు, గణేష్‌యూత్ నాయకులు వీరవల్లి మురళి, బొద్దులూరి వేణు, రామస్వామి, గిరి, గ్లోబల్ హెల్పింగ్ హ్యాండ్ నుండి ఉదయకుమార్, ఆ సంస్థ వైద్యులు పాల్గొన్నారు. గుడివాడలో ఎయిడ్స్ ర్యాలీ, సభ జరిపారు. యుపి స్కూలు ప్రధానోపాధ్యాయుడు పినపాటి రవికుమార్ అధ్యక్షత వహించారు. సర్పంచ్ మాతంగి రత్నం, గ్రామసమన్వయ కమిటీ అధ్యక్షురాలు కె.స్వర్ణలత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు. ఎన్.రంగారావు వందన సమర్పణ చేశారు. అంగలకుదురులో జరిగిన ర్యాలీని సర్పంచ్ నలుకుర్తి విజయ ప్రారంభించారు. ర్యాలీలో ఉప సర్పంచ్ ఎస్.వెంకట్రావు, కార్యదర్శి శేఖరరావు, హెల్త్ అసిస్టెంట్ కె.బాబు, రామయ్య, రామాంజనీదేవి, శ్రీను, ఉదయరాజు, విజయరాణి, విద్యార్థులు పాల్గొన్నారు. సంగం జాగర్లమూడి ఆరోగ్య కేంద్ర పరిధిలోని నందివెలుగు ర్యాలీలో డాక్టర్ ఎ.శ్రీవల్లి, సెక్టార్ సూపర్‌వైజరు షేషగిరిరావు, మరియమ్మ, గాలి రమణ, వై.వరలక్ష్మి, శివపార్వతి, పి.సత్యవతి, పి.శివకుమారి, పి.సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**వేమూరులో...**

వేమూరు: ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి ఎయిడ్స్ రోగులను ఆదరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ పుల్లారావు పిలుపునిచ్చారు. వేమూరులో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారు షేక్ హుస్సేన్, ఎం.ఇ.వో కె.హరిబాబు, ఎం.ఎల్.ఒ సిహెచ్.భాస్కరరావు, ప్రిన్సిపాల్ పి.వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులునాగేశ్వరరావు, కార్డ్స్ కో ఆర్డినేటర్‌ఎం.శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**చుండూరులో...**

చుండూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. వైద్యాధికారి డాక్టర్ టి.భాస్కరరావు, డిపిఎంఒ బి.హృదయరాజు, డి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సత్యన్నారాయణ, వెంకట్రావు, లక్ష్మీనారాయణ, అరుణశ్రీ, డిప్యూటీ తహశీల్దారు కృపాచారిపాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కార్డ్స్ సంస్థ నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు కృపాచారి, ప్రిన్సిపాల్ నాగార్జున, కార్డ్స్ సంస్థ కో ఆర్డినేటర్ డి.ప్రసన్నరావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావుపాల్గొన్నారు.

**కొల్లిపరలో...**

కొల్లిపర, డిసెంబరు 1 ప్రభాతవార్త: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొల్లిపర మండల వైద్యాధికారి వై.రాంబాబు అన్నారు. శనివారం నిర్వహించిన ర్యాలీలో డాక్టర్‌ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ రాంబాబునాయక్ పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో**

దుగ్గిరాల: వరల్డ్ విజన్ ఇండియా, జిహేవ్ ప్రాజెక్టు, గుడ్‌ఫ్రెండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్ ర్యాలీ జరిపారు. ఎమ్డీవో అల్లం స్లీవారెడ్డి, తహశీల్దారు డి.రాములు, సర్పంచ్ నాయుడు బాబూరావు, డ్వాక్రాకో ఆర్డినేటర్‌వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఒ బసవపున్నయ్య, కో ఆర్డినేటర్ గాలి రమేష్, కొండ్రుజయప్రకాష్, సాల్మన్, దాసు పాల్గొన్నారు. కె.ఆర్.ఆర్.ఎం డిగ్రీ కాలేజీలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్, యూత్‌రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. పి.యశ:పాల్, డి.ప్రభాకరరావు, టి.రామచంద్రరావు, అంకినీడుప్రసాద్, పి.తిరుపతయ్య, ఎస్.వి.శర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కాలనీవాసుల ప్రదర్శన

### వసతుల కోసం నేతలకు వినతి




తమ డిమాండ్లతో నినాదాలు చేస్తున్న కాలనీ ప్రజలు

తెనాలి, డిసెంబరు 1 ప్రభాతవార్త: స్థానికచంద్రబాబునాయుడు కాలనీలో మౌలికవసతుల కల్పించాలని డిమాండ్‌చేస్తూ కాలనీవాసులు శనివారం పట్టణంలో ప్రదర్శన జరిపారు. ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్, మునిసిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ తాడిబోయిన మస్తానమ్మ, కమిషనర్ ఎవీయస్ రామకృష్ణను వారు వేర్వేరుచోట్ల కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మురుగుకాల్వలు, రహదారులు లేక దుస్థితిలో జీవిస్తున్నామని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. వారంరోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మనోహర్‌వారికి హామీనిచ్చారు.

## 'విత్తనాల పంపిణీలో ప్రభుత్వం విఫలం'

దుగ్గిరాల, డిసెంబరు 1 ప్రభాతవార్త: మొక్కజొన్న విత్తనాల పంపిణీలో ప్రభుత్వం విఫలమయిందని దుగ్గిరాల నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జి చందు సాంబశివుడు విమర్శించారు. శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సరైన ప్రణాళిక లేకుండా పంపిణీకి పూనుకోవటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎరువులు నల్లబజారులో విక్రయిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.మండల పార్టీ అధ్యక్షుడు పొన్నం సాంబశివరావు, వాసిరెడ్డి శ్రీనివాస్, కంభంపాటి నరేంద్ర, యడ్ల సాంబశివరావు, మొవ్వా చంద్రశేఖర్, పుతుంబాక సాయికృష్ణ, యేమినేని కోటేశ్వరరావు, కాబోతు దేవదాసు, కన్నెగంటి సాంబశివరావు వీరితో ఉన్నారు.

## ఓటర్ల నమోదులో 'దేశం' నిమగ్నం

తెనాలి, డిసెంబరు 1 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పిలుపు ప్రకారం ఓటరు నమోదు కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు. పట్టణంలోని వివిధ వార్డులు, రూరల్ గ్రామాల్లో గత ఎన్నికల్లో పలువురి ఓట్లు గల్లంతయిన ఆరోపణలున్న విషయం తెలిసిందే. దీనిని దృష్టిలో వుంచుకొని ఈ పర్యాయం అర్హులైన అందరినీ ఓటర్లుగా నమోదుచేసేందుకు పార్టీ నాయకుడు అమిరినేని రాజా, కొత్తమాసు మల్లిబుజ్జి ఆధ్వర్యంలో ఓటరు నమోదుఫారాలను అందజేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఫోటోలతో సహా ఓటర్లకు వ్యయభారం అవుతున్నందున పేదలకు ఫోటోలు, జీరాక్స్‌ఫారాలను సొంతఖర్చుతో అందజేస్తున్నారు. ఫోటోల కార్యక్రమాన్ని ప్రభుత్వం తన బాధ్యతగా స్వీకరించకపోవటాన్ని గర్హిస్తున్నట్టు చెప్పారు. పువ్వాడ రవి, కూరపాటి రవికుమార్, మిరియాల మోహనబాబు వీరికి సహకరిస్తున్నారు.



ఓటరు దరఖాస్తులు పూర్తిచేయిస్తున్న దేశం నాయకులు